క్లుప్తంగా

ఎల్లమ్మదేవి ఆలయంలో శ్రావణమాస శోభ

అమ్రాబాద్: మండలంలోని తిర్మలాపూర్(బీకే)లో వెలసిన రేణుకాఎల్లమ్మదేవి ఆలయంలో శ్రావణమాస శోభ సంతరించుకుంది. శ్రావణ మాసం రెండో మంగళవారం సందర్భంగా భక్తులు ఎల్లమ్మదేవికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రేగింతల శ్రీనివాస్ భక్తులకు అన్నదానం చేశారు. పూజారులు కృష్ణయ్య, వెంకటయ్య, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

అందుబాటులో యూరియా



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని పీఏసీఎస్ గోదాంలో యూరియాను ఎరువులను అందుబాటులో ఉంచినట్లు పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. 28–28 యూరియా 244 బస్తాలు ఉన్నాయని బస్తాకు రూ.1680 లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 20–20 యూరియా 104 బస్తాలు, యూరియా 790 బస్తాలు, డీఏపీ 50 బస్తాలు, 26–26 420 బస్తాలు, పొటాష్ 293 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పాస్‌పుస్తకం జిరాక్స్ తీసుకుని వస్తే యూరియా, డీఏపీ అందిస్తామన్నారు. సమావేశంలో శ్యాం, రామునాయక్ పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

కల్వకుర్తిరూరల్: ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గాంధీనగర్ మైసమ్మ దేవాలయం వద్ద మంగళవారం అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఒకరి అవయవదానం మరొకరి జీవితంలో వెలుగునిస్తుందన్నారు. పలువురు నాయకులు, యువకులు అవయవదానానికి అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, నర్సింహా, వివేకానంద, బాబీదేవ్, మహేశ్వర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే నివాళి



కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్రలో వెల్దండ సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కాయతి ప్రభాకర్‌రెడ్డి 3వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రభాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు బాలాజీసింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కాయతి ఆశాదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్, మిరియాల శ్రీనివాస్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, బచ్చు రామకృష్ణ, సుదర్శన్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఫొటో తప్పనిసరిగా వాడాలి

స్టడీమెటీరియల్ అందజేత

తాడూరు: మండలంలోని యత్మాతాపూర్ గ్రామానికి చెందిన పుట్టపాగ రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం కుటుంబసభ్యుడు రాజేందర్‌రెడ్డి పాఠశాల విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేశారు. 30 మంది విద్యార్థులకు షూ, బెల్టు, ఐడీకార్డ్స్, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.

మౌలిక వసతులు కల్పించాలి

వెల్దండ: వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా వెనకబడిన సహాయ అధికారి శ్రీరాము పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర బీసీ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థుల గదులను, వంటశాలలను, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఇన్‌చార్జ్ వార్డెన్ రామకృష్ణ ఉన్నారు.

వ్యవసాయ ప్రణాళికలో కాంగ్రెస్ విఫలం



వెల్దండ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినా వ్యవసాయ ప్రణాళికలో పూర్తిగా విఫలమయ్యారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుండాలలో కేఎల్‌ఐ కాల్వను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఏడాదిలో ఏప్రిల్ ప్రణాళిక సిద్ధం చేసుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా, సాగు నీరు కాల్వల మరమ్మతు, చెరువుల అలుగులు, తూముల మరమ్మతు చేపట్టి ప్రణాళిక సిద్ధం చేసుకొని రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. పంటల సాగుకు రైతుభరోసా, రుణమాఫీ సకాలంలో చేయకపోవడంతో నేడు రాష్ట్రంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కేఎల్‌ఐ ద్వారా ప్యాకేజీ నంబర్ 28, 29, 30 పంపుల నుంచి నీరు ఎత్తిపోయాలన్నారు. పుట్టరాంరెడ్డి, శేఖర్‌ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతను చాటుదాం



పెద్దకొత్తపల్లిలో..



అచ్చంపేటలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

అచ్చంపేట: ఇంటింటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యతను చాటుదామని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బల్మూరి జానకి కోరారు. మంగళవారం బీజేపీ ఆధర్యంలో మంగళవారం పట్టణంలో నిర్వహించిన జాతీయ జెండాల ప్రదర్శన, ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. భారత దేశ గొప్ప సంస్కృతి సాంప్రదాయంతో పాటు దేశ ఔనత్యాన్ని చాటి చెప్పేందుకే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని తహసీల్దార్ యూసుఫ్ అలీ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తపాలా ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగ ర్యాలీని ఆయన ప్రారంభించారు. కుల మతాలకతీతంగా జాతీయ సమైక్యత కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ రవికుమార్, తపాలా సిబ్బంది మల్లేష్, గోపాల్‌రావు, శశి, లిఖిత, నిరంజన్, ఉమ, మహేష్, శంకర్, రాకేశ్, శ్యామల పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ

ఉప్పునుంతల: మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు వావిలాల రమేష్, జిల్లా కన్వీనర్ రాఘవేందర్‌గౌడ్ జాతీయ జెండాల పంపిణీ చేశారు. ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరేష్, తోట్ల మహేష్ యాదవ్, శేఖర్, శివశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన శ్రీశైలం, గంగాదారి శేఖర్‌లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మంగళవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంజీవ్‌కుమార్ యాదవ్ బాధితులను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంగళవారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ స్వాతంత్ర్య సమరయోధుల జీవితచరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, అధ్యక్షుడు మధుగౌడ్, నాయకులు ఆంజనేయులు, బాలపీర్, నవీన్, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి వినతి



నాగర్‌కర్నూల్‌రూరల్: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సంచార పశువైద్యశాలల ఉద్యోగ సంఘాల నాయకులు మంగళవారం జిల్లా పశువైద్యాధికారి రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకుడు యాదగిరి మాట్లాడుతూ సంచార పశువైద్యశాలలను పశుసంవర్ధక శాఖలో విలీనం చేసిన ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మానస, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఉప్పునుంతల: డ్రగ్స్, గంజాయి రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎస్‌ఐ లెనిన్ కోరారు. మంగళవారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఎస్‌ఐ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు వర్దం సైదులు, నాయకులు నాగరాజు, శేఖర్, ఆంజనేయులు, రాములు, కొండల్ పాల్గొన్నారు.

మహిళకు తీవ్రగాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: నీటి ట్యాంకులో కిందపడి మహిళకు తీవ్రగాయాలైన ఘటన మండలంలోని గగ్గలపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గగ్గలపల్లి గ్రామానికి చెందిన నాగయ్య మిషన్ భగీరథలో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తున్నాడు. తండ్రికి జ్వరం రావడంతో కూతురు భీమమ్మ మిషన్ భగీరథ నీటి ట్యాంకును కడిగేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం జనరల్ ఆస్పత్రికి తరలించారు.

వైభవంగా సహస్ర మహా గాయత్రి యజ్ఞం

నాగర్‌కర్నూల్: శ్రావణమాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో సహస్ర మహా యజ్ఞ సమితి నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సహస్ర గాయత్రి యజ్ఞం నిర్వహించారు. మంగళవారం రాంనగర్ కాలనీలోని విశ్రాంత ఉపాధ్యాయులు వంగ ఆంజనేయులు గౌడ్ మంజుల దంపతులతో వారి స్వగృహంలో సహస్ర గీతా యజ్ఞాన్ని వేద మంత్ర చరణాల మధ్య కొనసాగింది. కార్యక్రమంలో యజ్ఞ కమిటీ అధ్యక్షుడు భూత్పూర్ కష్టయ్య, కార్యదర్శి శివశంకర్ రుత్వికులు మిడిదొడ్డి చంద్రశేఖర్, ఆకారపు ఫణి కుమార్, మిదిదొడ్డి శ్రీదేవి, గీత, శ్రీనివాసులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గుజ్జరి హైమావతి జ్ఞాపకార్థం రిటైర్డ్ ఉపాధ్యాయుడు గుజ్జరి నర్సింహా 110 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, అట్లాస్, అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ గౌడ్, ఉపాధ్యాయలు తదిరులు పాల్గొన్నారు.

బదిలీలు సాధారణం



నాగర్‌కర్నూల్ క్రైం: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.వెంకటదాసు అన్నారు. మండలంలోని పెద్దముద్దునూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బందికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన ఎంపీహెచ్‌ఈఓ రజితమ్మ, ఎంపీహెచ్ఎస్ శంకరమ్మ, స్టాఫ్‌నర్స్ లక్ష్మమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.రవికుమార్, ఆర్‌ఎంఓ డా దశరథ్ పాల్గొన్నారు.

పనుల వేగవంతం చేస్తాం



కొల్లాపూర్: మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులను వేగవంతం చేస్తామని చైర్‌పర్సన్ మేకల రమ్యనాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆమె 19 వవార్డు కౌన్సిలర్ శ్రీదేవి గౌతంగౌడ్‌తో కలిసి వార్డులో పర్యటించారు. మురుగు కాలువల నిర్మాణాలకు టీయూఎఫ్ఐడీసీ నిధులు కేటాయిస్తామని తెలిపారు. వర్క్ఇన్‌స్పెక్టర్ మన్నెం, కాంగ్రెస్ నాయకులు దిలీప్‌శెట్టి, విశాల్ తదితరులున్నారు.

పారిశుద్ధ్యంపై శ్రద్ధ

చారకొండ: పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ప్రత్యేక అధికారి ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన పంచాయతీ కార్యదర్శితో కలిసి పర్యంటించారు. రూ.43 వేల నిధులతో 90 లైట్లను ఏర్పాటు చేయించారు. పంచాయతీ కార్యదర్శి గణేష్ తదితరులు ఉన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

వెల్దండ: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ కురుమూర్తి పేర్కొన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా, ఆధార్‌నెంబర్, పాన్‌కార్డు వివరాలు చెప్పొద్దన్నారు.

విజయోత్సవ ర్యాలీకి తరలిన నాయకులు



తాడూరు మండలం పాపగల్‌లో నుంచి తరలివెళ్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్: ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకోనున్న మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. వివిధ మండలాల నుంచి తిమ్మాజిపేట మండల కేంద్రానికి చేరుకొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దానం జగన్ రాజ్, నాయకులు జోగు ప్రదీప్, వెంకటేష్, ప్రశాంత్, రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, దానం బాలరాజ్ దేవస్వామి, శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మీదింటి సురేందర్, రామస్వామి, పరశురాములు, తదితరులు ఉన్నారు.

తాడూరు: మండలంలోని పాపగల్ ఎమ్మార్పీఎస్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు హైదరాబాద్‌కు వివిధ వాహనాలలో తరలివెళ్లారు. నాయకులు రవీందర్, శ్రీశైలం, మహేష్, మల్లేష్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

లింగాల: హైదరాబాద్‌లో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి మండలం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు బంగారయ్య ఆధ్వర్యంలో శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అంబట్‌పల్లికి చెందిన గిరిప్రసాద్‌కు నివాళి అర్పించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. ఈశ్వర్, నర్సింహా, సిద్దూ, వెంకటయ్య, సుధాకర్, పరమానంద, రాము, రవి, చిన్న, రాంచందర్, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత ఢిల్లీ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మంగళవారం సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌కు రానుండటంతో ఆ సంఘం నాయకులు మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్లారు. సికింద్రాబాద్ నుంచి బషీర్‌బాగ్ మాదిగ దండోరా విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు.

చదువుతోనే ఉజ్వల్ భవిష్యత్

వెల్దండ: చదువుతోనే ఉజ్వల్ భవిష్యత్ ఉంటుందని ప్రిన్సిపాల్ పుష్పలత పేర్కొన్నారు. మంగళవారం మోడల్ హైస్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ, బుచ్చయ్య, మల్లేష్, పీడీ రవీందర్, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

హిందూ ఐక్యతా ర్యాలీ



శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిలో నిరసన తెలుపుతున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మూక దాడులను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం హిందు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. 4 వేల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, బీజేపీ నాయకులు, కిరాణ వర్తక సంఘాలు, బంగారు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని బస్టాండ్ నుంచి డిపో వరకు ర్యాలీ చేపట్టారు. విభాగ్ సంఘ్‌చాలక్ ఎమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి, వేదిక ఆర్గనైజర్ మునిరెడ్డిసుధాకర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, నారాయణరెడ్డి, శివయ్యగౌడ్, వేణు, బాలస్వామి, రాజవర్ధన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నరేష్, యాదగిరిరావు, భూషయ్య, బాబుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

మన్ననూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింసాకాండ దురదుష్టకరమని విశ్వహిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సంబు వెంకటరమణ అన్నారు. మంగళవారం శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిలోని వివేకానంద విగ్రహం ఎదుట హిందూ సంఘాల నాయకులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రిజర్వేషన్లతో చెలరేగిన ఆందోళనలు క్రమంగా దేశంలోని హిందువులపై హింసాత్మక చోటు చేసుకోవడం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘంలో చర్చించి ఆ దేశంలోని హిందువులకు రక్షణ కల్పించేవిధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్యసమాజ్, ఆర్‌ఎస్‌ఎస్, హిందు వాహిని తదితర సంఘాల నాయకులు సత్యనారాయణ, శేఖర్, శ్రీనువాసులు, నర్సింహ్మాచారి, నిరంజన్, సురేష్, బాలకృష్ణ, రమేష్, ఇసూఫ్, శరణ్, రాజు, బాల్‌నారాయణ, మల్లికార్జున్, శ్రీకాంత్, ఉసేన్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కంటి వైద్య శిబిరం



పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్యాధికారి బాలాజీ 30 మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు విజయ్‌కుమార్, తేజశ్విని, వైద్య సిబ్బంది లక్ష్మీ నరసింహగౌడ్, సంపత్ కుమార్, చెన్నయ్య, నాగమణి, శివ పాల్గొన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలం వటువర్లపల్లిలోని పీహెచ్‌సీ పరిధిలోని చెంచు కాలనీలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 46 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్, వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ చెంచులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. డాక్టర్ అభిలాష్, హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, డీపీఎంఓ మధుమోహన్, రాజేష్, లోక్య, సరోజ, పద్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

తెలకపల్లి: మండలంలోని కార్వంగలో బుధవారం నేషనల్ ఆయిష్‌మిషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

కృష్ణానది తీరాన పర్యాటకుల సందడి



సెల్ఫీలు తీసుకుంటున్న పర్యాటకులు

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్టలో కృష్ణానది తీరాన మంగళవారం నిండుకుండలా ప్రవహిస్తున్న కృష్ణానదిని చూడటానికి సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 15 రోజుల నుంచి కృష్ణానది ప్రవహిస్తుండడంతో కృష్ణానది చుట్టూ నల్లమల అడవులు, మంచాలకట్టలోని పురాతన ఆలయాలను దర్శించుకోవడానికి పర్యాటకులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నది ఒడ్డున పర్యాటకులు సందడి చేశారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



తెలకపల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

తెలకపల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గోపస్ లక్ష్మన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామహరేకృష్ణ సంస్థకు అప్పజెప్పాలన్నా ఆలోచనను విరమించుకోవాలన్నారు. ఆ సంస్థకు అప్పగిస్తే రాష్ట్రవ్యాప్తంగా 54 వేల మధ్యాహ్న భోజన కార్మికులు ఉపాధి కోల్పోతారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ పాండుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆ సంఘం మండల అధ్యక్షురాలు ప్రశాంతి, పుష్ప, సీఐటీయూ నాయకులు విజయ్‌గౌడ్, సరస్వతి, పార్వతమ్మ, చెన్నమ్మ, లక్ష్మీ, బంగారమ్మ, పద్మ, గోవిందమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ..

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, అనురాధ, నిర్మల, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీడీపీఓ ఆకస్మిక తనిఖీ

లింగాల: మండలంలోని లింగాల, దారారం, రాయవరం అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఐసీడీఎస్ సీడీపీఓ దమయంతి ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో రికార్డులను ఆమె పరిశీలించారు. పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అన్ని కేంద్రాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలని సూచించారు. సూపర్‌వైజర్ గిరిజ, ఆయా కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలి



మన్ననూర్: మన్ననూరు చర్చి నుంచి ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.1.93 కోట్ల నిధులను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి హరీష్‌రావు పనులను ప్రారంభించారు. కాని పనులు మాత్రం ఇప్పటికి ప్రారంభంకాకపోవడంతో స్థానికులు రోడ్డు నిర్మాణ పనులు చేస్తారా లేదా అనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. మంగళవారం గ్రామస్తులతో కలిసి బీజేపీ నాయకుడు పులిజాల శేఖర్ విలేకరులతో మాట్లాడారు. మంత్రి శంకుస్థాపన చేసి ఏడాది దాటినా దాటినా ఆ పనుల ఊసే ఎత్తడంలేదని వాపోయారు. గతుకుల రోడ్డుతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ, శ్రీకాంత్, మహిళలు పాల్గొన్నారు.

చెంచు మషమ్మకు న్యాయం చేయాలి



కొల్లాపూర్: మండలంలోని ముక్కిడిగుండంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రగాయపడిన చెంచు మహిళ మషమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల్‌నర్సింహా డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. చెంచు మషమ్మతో పాటు ఆమె కుమారులతో కొందరు స్థానికంగా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కలెక్టర్, ఐటీడీఏ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. నల్లమల పరిసర ప్రాంతంలోని చెంచుల రక్షణ కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, పట్టణ కార్యదర్శి యూసూఫ్ తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

పెంట్లవెల్లి: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు 8 నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, ప్రమాదబీమా రూ.10 లక్షలు చెల్లించాలని కోరారు. చిట్టెమ్మ, లక్ష్మీ, మహేష్, చందు, చెన్నమ్మ, నరిసింహ, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

నాగర్‌కర్నూల్‌రూరల్: వైద్య రంగంలో పనిచేస్తున్న ఆశావర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వర్దం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు రామయ్య, కోశాధికారి అశోక్, ఆశా వర్కర్స్ జిల్లా నాయకులు కళావతి, శ్రీదేవి, మహాలక్ష్మి, భాగ్యమ్మ, రాధ, వరలక్ష్మి, కృష్ణవేణి, అలివేల, మంజుల, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి పరామర్శ

నాగర్‌కర్నూల్‌రూరల్: తాగునీటి ట్యాంక్ శుభ్రపరుస్తుండగా గాయపడి జాల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీవమ్మను మంగళవారం సీపీఐ రాష్ట్ర నాయకుడు వార్ల వెంకటయ్య పరామర్శించారు. హెల్పర్లతో తాగునీటి ట్యాంకర్ శుభ్రం చేయించడం సరికాదన్నారు. బీఎంపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గడ్డం విజయ్, వెంకటయ్య,మారేడు శివశంకర్, గోపిచారి ఉన్నారు.